www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

| సంపుటి : 13 | సంచిక :352 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 11 బుధవారం, మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 352 | Rangareddy | Editor : Yela.Purushotham | 11 Wednesday , MARCH 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad




NNTV TELANGANA నగర నిజం

## గాలి కుంటు వ్యాధి నివారణ టికా వేయించాలి

- డాక్టర్ దేవి రెడ్డి



**మొయినాబాద్, మార్చి 10 (నగర నిజం):** గాలి కుంటు వ్యాధి నివారణ కార్యక్రమం లో భాగంగా తేదీ 10.03.26 అమ్డాపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణకు టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో అమ్డాపూర్ సర్పంచ్ మద్యపాగ కృష్ణ, ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి, వార్డ్ సభ్యులు కృష్ణ ,ఓ.ఎస్. రవి, గోపాలమిత్ర శ్రీను పశు పోషకులు పాల్గొన్నారు. ఈ గాలి కుంటు వ్యాధి ఆఫ్తో వైరస్ వలన సంక్రమిస్తుంది. ఈ వ్యాది వలన తీవ్రమైన జ్వరం, నోటిలో పుండ్లు ఏర్పడి మేత తినలేకపోవడం, కాళ్ళలో పుండ్లు వచ్చి నడవ లేకపోవడం వలన పాడి పశువలలో పాల ఉత్పత్తి తగ్గడం, పునరుత్పత్తి మరియు పని సామర్థ్యం తగ్గడం వలన రైతుకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుంది. కావున 4 నెలలు పైబడిన అన్ని గోజాతి మరియు గేదె జాతి పశువులకు ఈ టీకాలు తప్పక ఇప్పించుకొండి. కావున మీ గ్రామాలకు పశు వైద్య సిబ్బంది వచ్చినపుడు మీరు సహకరించగలరు..ఈ యొక్క కార్యక్రమంన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మనవి. డాక్టర్. దేవి.రెడ్డి పశు వైద్యాధికారి, ప్రాథమిక పశు వైద్య కేంద్రం అమ్డాపూర్. ఈ కార్యక్రమంలో కాకుల ప్రవీణ్, వడ్ల నర్సింహా చారి పాల్గొన్నారు.

తీర్పుల తెలుగీకరణ
మిగతాది 4లో

# పటాన్‌చెరులో ఘనంగా ఇఫ్తార్ విందు






- క్రమశిక్షణకు, శాంతికి మరియు సహనానికి ప్రతీక
- ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్ష

**విరమించిన ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి**

**నగర నిజం మార్చి 10:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.పటాన్ చేరు పట్టణంలోని మైనార్టీ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. అనంతరం ఆదిత్య రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి విందులో పాల్గొని, వారికి స్వయంగా పలహారాలు వడ్డించి ఉపవాస దీక్షను విరమింపజేశారు.ఈ సందర్భంగా ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ మాసం క్రమశిక్షణకు, శాంతికి మరియు సహనానికి ప్రతీక అని కొనియాడారు.ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. సమాజంలో కులమతాలకు అతీతంగా ఐక్యత, సోదరభావం మరింత బలపడాలి“ అని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏకే ఫౌండేషన్ అధ్యక్షుడు ఖదీర్ బాయి, బండ్లగూడ మాజీ సర్పంచ్ జయమ్మ, స్థానిక మైనార్టీ మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# నన్ను ఒక ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారు

- వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల

**పక్షాన నిలబడ్డ తనను అరెస్ట్ చేశారన్న కవిత**

**హైదరాబాద్, నగరనిజం:**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారు. నిరాహార దీక్షకు దిగిన తనను పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పేదల కోసం గళమెత్తిన తనను ఒక ఉగ్రవాదిలా భావించి అరెస్ట్ చేశారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు.హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన కవిత, వెలుగుమట్లలో పేదలు కష్టపడి కట్టుకున్న ఇళ్లను అధికారులు కర్కశంగా కూల్చివేసిన తీరును తప్పుబట్టారు. భూదాన్ భూములు అంటేనే పేదలకు ఇచ్చేవి అని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ భూములను పెద్దలకు కట్టబెట్టేందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. కూల్చివేసిన చోటే మళ్లీ ఇళ్లను నిర్మించి బాధితులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ, ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చివేస్తున్న తీరును గమనించాలని కవిత సూచించారు. ఈ అన్యాయంపై ఆయనకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నివాళి

- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్





**ఎల్బీనగర్, మార్చి 10 (నగర నిజం):** సామాజిక సంస్కర్త, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మీ రామన్ గౌడ్ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేసిన మహనీయురాలని అన్నారు. తన భర్త జ్యోతిరావ్ పూలేతో కలిసి 1848లో పూణేలో దేశంలోని మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కులమత భేదాలకు అతీతంగా సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆమె జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజంలో ఎదురైన అవమానాలు, అడ్డంకులను లెక్కచేయకుండా మహిళల విద్య కోసం పోరాడిన ధైర్యవంతురాలని కొనియాడారు. తక్కువ కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో అనేక పాఠశాలలు ప్రారంభించి మహిళలకు ఉచిత విద్య అందించారని తెలిపారు. రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా హక్కులు, సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయురాలని అన్నారు. బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆమె తన భర్తతో కలిసి “సత్యశోధక్ సమాజ్” స్థాపించి సామాజిక మార్పు కోసం ఉద్యమం నడిపారని చెప్పారు.189697లో దేశంలో కరువు, ప్లేగు వ్యాధి సమయంలో పేదలు, అనాథలకు సేవలు అందిస్తూ చివరికి ప్లేగు వ్యాధి బారినపడి 1897 మార్చి 10న మరణించారని పేర్కొన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, గోపి, కళ, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

- విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి

**చదవాలి**



**వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 10** వనపర్తి పట్టణం లో 8వ వార్డు శ్రీనివాసపురం లో మంగళవారం నాడు ప్రాథమిక పాఠశాలలో “విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ” అనే కార్యక్రమంలో ఈ రోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ శాంభవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం సాధారణంగా ఈ రోజున కొంతమంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారికి పాఠాలు బోధించే అవకాశం ఇచ్చాము . వారు బ్లాక్‌బోర్డ్ వద్ద నిలబడి తమ సహ విద్యార్థులకు పాఠాలను వివరంగా చెప్పడం ద్వారా ఉపాధ్యాయుల పాత్రను అనుభవిస్తారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల కష్టం, బాధ్యతలు ఎంత గొప్పవో అర్థమవుతుంది. ఒక తరగతిని సక్రమంగా నిర్వహించడం, అందరికీ అర్థమయ్యేలా బోధించడం ఎంత కష్టమో వారు గ్రహిస్తారు. అలాగే విద్యార్థులలో మాట్లాడే నైపుణ్యం, నాయకత్వ గుణాలు, ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతాయి. విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ అనే కార్యక్రమం విద్యార్థులకు మంచి అనుభవాన్ని ఇస్తుంది. ఇది ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని పెంచడమే కాకుండా విద్యార్థులలో బాధ్యతా భావాన్ని పెంపొందిస్తుంది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంఈఓ గుజ్జుల అఖిలేష్, హెడ్మాస్టర్ లక్కీ మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించినటువంటి మా ప్రధానోపాధ్యాయురాలికి ఉపాధ్యాయులందరికీ శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నామన్నారు.16 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థుల బోధనను చూసి సంతోషపడ్డారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్య యొక్క గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ప్రతి విద్యార్థి దేశానికి, రాష్ట్రానికి పుట్టి పెరిగిన ప్రాంతానికి అమ్మ నాన్నలకు మంచి పేరు తేవాలన్నారు. చదువులో రాణించాలంటే కృషితో, పట్టుదలగా చదవాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు విద్య గొప్పతనం గురించి చెబుతూ, ఈరోజు పిల్లలు ఉపాధ్యాయులు అయినటువంటి వేళ చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు.రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, కలెక్టర్లుగా తయారు చేసి నవ సమాజ నిర్మాణానికి వారిని పంపే గురువు బాధ్యత ఒక ఉపాధ్యాయుని పైనే ఉంటుంది అన్నారు. అలాంటి వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. రాజేశ్వరి, టి. శ్వేత,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# భాగ్యరథి డిగ్రీ కాలేజీలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు

**కుత్బుల్లాపూర్, 10 (నగర నిజం ప్రతినిధి):** చింతల్‌లోని భాగ్యరధి డిగ్రీ కాలేజీలో యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, వాటి దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమానికి జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును పూర్తిగా నాశనం చేసే ప్రమాదకరమైన అలవాటు అని పేర్కొన్నారు. మొదట ఆసక్తిగా ప్రారంభమయ్యే ఈ అలవాటు క్రమంగా వ్యక్తిగత జీవితం, కుటుంబ జీవితం, చదువు మరియు కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు చదువుపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.అదేవిధంగా ఎస్ఐ నాయుడు, డీఐ ధనుంజయ్ మరియు పోలీస్



సిబ్బంది కూడా ఈ సదస్సులో పాల్గొని మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యానికి కలిగే తీవ్రమైన సమస్యలు, కుటుంబాలకు కలిగే ఇబ్బందులు మరియు సమాజంపై పడే ప్రతికూల ప్రభావాల గురించి వివరించారు. డ్రగ్స్ వినియోగం చట్టవిరుద్ధమని, అలాంటి కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కూడా పోలీసులను వివిధ ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మత్తు పదార్థాల ప్రమాదాలపై పోలీసులు ఇచ్చిన సూచనలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, బీకాం, బీఎస్సీ, బీబీఏ విభాగాల విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల యాజమాన్యం పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.

# ఉపాధి హామీ పనుల్లో ఆన్ లైన్ మస్టర్ విధానాన్ని తొలగించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి జబ్బార్



**కొల్లాపూర్ మార్చి10 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** మంగళవారం పానుగల్ మండలంలోని దవాజ్ పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బర్ మండల నాయకులు సూర్యవంశం రాము, సిపిఎం నాయకులు దేవేందర్ లు కలిసి ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ మాట్లాడుతూ,, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడానికి ఖండిస్తున్నామన్నారు, గతంలో కేంద్ర ప్రభుత్వం తొంభై శాతం రాష్ట్ర ప్రభుత్వం పది శాతం , నిధులను ఉపాధికి ఖర్చు పెట్టే వారిని కొత్త చట్టశీ ప్రకారం కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం నిధులను భరించాలని నిబంధన పెట్టిందన్నారు, దీంతో ఉపాధి పథకాన్ని నీరుగారిచే విధంగా బిజెపి ప్రభుత్వం ద్వంద ప్రమాణాలకు నిన్ను వస్తారు పాలు పడుతుందని విమర్శించారు, ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో టెంట్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని, తాగునీరు సరఫరా చేయాలని, జీవోలో ఉన్న అధికారులు అలసత్యం వల్ల అమలు కావడం లేదన్నారు, ఉపాధి పనులు చేసిన కూలీలకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ప్రతిరోజు రెండు పూటల ఫోటో క్యాప్చర్ చేయాలన నిబంధన సవరించాలని అన్నారు, పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని విజ్ఞప్తి చేశారు, ఉపాధి కూలీలకు దినసరి కూలీ 600 రూపాయలు చెల్లించాలని, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దవాజ్ పల్లి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీని కలిసిన రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య బీసీల హక్కుల కోసం ప్రత్యేక చట్టం కోరుతూ విజ్ఞప్తి

- 50 ఏళ్ల బీసీ ఉద్యమానికి గుర్తింపుడ కులవృత్తుల పరిరక్షణపై ప్రధానితో చర్చ.
- బీసీ ఉద్యమాన్ని బలోపేతం డాక్టర్ అరుణ్ కుమార్ తో సాధ్యమన్న ప్రధాని మోడీ.



**మెదక్ బ్యూరో: నగర నిజం : న్యూఢిల్లీ:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ను రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీల సమస్యలు, కులవృత్తుల పరిరక్షణపై ప్రధానితో చర్చించారు.గత 50 సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఆర్. కృష్ణయ్య చేస్తున్న ఉద్యమానికి ప్రధాని అభినందనలు తెలిపినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కూడా ప్రధాని సూచించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా చట్టసభల్లో బీసీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, సంప్రదాయ కులవృత్తులను కాపాడేందుకు ప్రత్యేక ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని ప్రధానిని కోరినట్లు డాక్టర్ అరుణ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. ఈ సమావేశంలో కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం





- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మార్చి 12వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల శిక్షణా తరగతులకు సంబంధించి మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.

**మెదక్ బ్యూరో: నగర నిజం :తేది 10.3.2026.** మంగళ వారం హైదరాబాద్ నుండి సీఎస్ రామక్రిష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, 12వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ చైర్మన్, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ..ప్రజాపాలనను మరింత ప్రజలకు చేరువ చేయడానికి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించడం ముఖ్యమని తెలిపారు. అందుకు అనుగుణంగా మార్చి 12న నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి సంబంధించి విభాగాల వారీగా మినిట్ టు మినిట్ ప్రోగ్రాం రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ప్రతిరోజూ సమీక్షిస్తూ మున్సిపల్ అధికారులు, జిల్లా పంచాయతి అధికారుల నుండి రోజువారీ నివేదికలు అందించాలని సూచించారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, గ్రామాలు, పట్టణాల్లో శుభ్రత మరియు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆదర్శప్రాయురాలు: మద్దిలేటి మాదిగ

- శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే వర్ధంతి
- సావిత్రిబాయి పూలే కు ఘనంగా నివాళి అర్పించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నేత మద్దిలేటి మాదిగ సహా పలువురు దండోరా నేతలు



**రాజేంద్రనగర్, మార్చి 10 (నగరనిజం ప్రతినిధి):** భారతజాతి ముద్దుబిడ్డ, దేశతులి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే భారత జాతికి ఆదర్శప్రాయురాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ పేర్కొన్నారు. సామాజిక సేవే లక్ష్యంగా పెట్టుకొని జీవితాన్ని త్యాగం చేసిన సావిత్రిబాయి పూలే ఆశయాల సాధన కోసం యువత నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ శంషాబాద్ పట్టణ ఇంచార్జ్ చిన్న గండు భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు మద్దిలేటి మాదిగతో పాటు ఎమ్మార్పీఎస్ శంషాబాద్ ఇంచార్జ్ కొత్తూరు రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నేతలు మంగలారం రత్నం మాదిగ, సీనియర్ నేతలు ఆర్ఎస్ చిట్టిబాబు, ఆర్ రాజు, డేవిడ్, నారాయణ, శంషాబాద్ టౌన్ ఇంచార్జ్ చిన్నగండు భాస్కర్ మాదిగ తదితర నేతలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మద్దిలేటి మాదిగ.... సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శమని చెప్పారు. సమాజంలోని యువత సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళల్లో నిరక్షరాస్యతను నిర్మూలించి వారిలో చైతన్యం నింపడానికి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చేసిన కృషి మరువలేనిది అన్నారు. సామాజిక సేవే లక్ష్యంగా పెట్టుకొని అహర్నిశలు సమాజం కోసం పనిచేసిన సావిత్రిబాయి పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మద్దిలేటి మాదిగ పిలుపునిచ్చారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**నగర నిజం సంగారెడ్డి, మార్చి 10:–** మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మరియు టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలరన్నారు. ఒకప్పుడు కంటే ఇప్పుడు పబ్లిక్ సర్వీసుల్లో మహిళా ఉద్యోగులు, ప్రజాసేవలో మహిళా ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రత్యేకతను చాటుకుంటూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. మహిళలకు దూరదృష్టి ఎక్కువగా ఉంటుందని, పనులను క్రమబద్ధంగా నిర్వహించే సామర్థ్యం మహిళలలో ఎక్కువగా ఉంటుందని అన్నారు. మహిళలకు ప్రోత్సాహం కల్పించి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తే అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించ గలరన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను అన్ని విధాల ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అన్ని కార్యక్రమాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ పూర్తి ఆరోగ్య ప్రొఫైల్ రూపొందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే మహిళలు తమ ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళల ఉన్నతి సమాజాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలు, పురుషులు సమానులని అన్నారు. పిల్లలకు మొదటి గురువు తల్లేనని, ఆడ మగ అన్న తేడా లేకుండా పిల్లలను క్రమశిక్షణతో పెంచి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిపైనే ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా మహిళల్లోనే మార్పు రావాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు మహిళల పేరిట అందుతున్నాయని తెలిపారు. మహిళలు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా మహిళల రక్షణకు సంబంధించిన పలు చట్టాల గురించి ఆమె వివరించారు.అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు మేమెంటో, సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు న్యూట్రిషన్ కిట్స్ అందజేశారు.అంతకుముందు పలువురు వక్తలు మహిళా దినోత్సవం ప్రాముఖ్యతపై ప్రసంగించగా, బాలసదనం విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ కుమార్,డిడబ్ల్యూఓ లలిత కుమారి, డిఆర్డీవో జ్యోతి, జిల్లా అధికారులు, డిఎంఅండ్‌హెచ్‌ఓ, సీడీపీవోలు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల





హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. హైదరాబాద్ చేరుకున్న గవర్నర్ దంపతులు.... శంషాబాద్ విమానాశ్రయం నుండి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

- శంషాబాద్ విమానాశ్రయంలో గవర్నర్ దంపతులకు ఘనంగా స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- నేడు కొత్త గవర్నర్ చేత పదవి ప్రమాణ స్వీకారం చేయించనున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**రాజేంద్రనగర్, మార్చి 10 (నగరనిజం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రానికి కొత్త గవర్నర్ గా నియమితులైన శివ ప్రతాప్ శుక్ల హైదరాబాద్ చేరుకున్నారు. మంగళవారం నాడు ఢిల్లీ నుండి హైదరాబాద్ చేరుకున్న గవర్నర్ దంపతులకు శంషాబాద్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తదితర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ గవర్నర్ గా నియమితులైన శివ ప్రతాప్ శుక్ల చేత బుధవారం నాడు (నేడు)



# భానూరులో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కొండపోచమ్మ జాతర మహోత్సవం





**కుత్బుల్లాపూర్, 10 (నగర నిజం ప్రతినిధి):**సంగారెడ్డి జిల్లా భానూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కొండపోచమ్మ జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. గత ఐదు రోజులుగా జరుగుతున్న ఈ జాతరలో పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.జాతరలో భాగంగా మంగళవారం రోజు కొండపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు మరియు పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి పండుగ వాతావరణం నెలకొంది.ఈ జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడి జాతర విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టి. శాంతయ్య, రెండో వార్డ్ సభ్యుడు కుమ్మరి పాపయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, అలాగే గ్రామ నాయకులు గోపాల్, కుమ్మరి జంగయ్య, కుమ్మరి బాలయ్య తదితర వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, కుమ్మరి సంఘ సభ్యులు పాల్గొన్నారు. జాతర ఏర్పాట్లలో గ్రామ యువకులు, కమిటీ సభ్యులు ప్రత్యేకంగా శ్రమించారు.జాతర సందర్భంగా దేవతలకు అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, హోమాలు నిర్వహించడంతో పాటు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.అదేవిధంగా జాతరలో భాగంగా గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. గ్రామస్తులు, భక్తులు కలిసి భక్తి శ్రద్ధలతో జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దేవతలను దర్శించుకుని గ్రామానికి శాంతి, సుభిక్షాలు కలగాలని ప్రార్థించారు.



## మహిళా క్రీడోత్సవాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభం



**నగర నిజం మార్చి 10:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం లో నిర్వహించిన మహిళా క్రీడోత్సవాలను మంగళవారం ఉదయం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయిలో రెండు రోజులపాటు మహిళా క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ఆనందకరమని, ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనం కోసం క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు.మార్చి 12న పటాన్చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వేలాదిమంది మహిళలతో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొంటున్న మహిళలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరరావు, రాములు, సుధాకర్, సిఐ వినాయక్ రెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు.

## భానుర్ కొండపోచమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**నగర నిజం మార్చి 10** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ కొండపోచమ్మ దేవాలయంలో మంగళవారం నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, 10 (నగర నిజం ప్రతినిధి):**మియాపూర్‌కు చెందిన ప్రముఖులు, గౌరవనీయులైన పెద్దలు శ్రీ రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ గారి జన్మదిన సందర్భంగా పలువురు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతూ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ నవీన్, వంశీతో కలిసి ఓం ప్రకాష్ గౌడ్ గారిని వ్యక్తిగతంగా కలుసుకుని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందస్తుగా ఉన్న ఇతర కార్యక్రమాల కారణంగా నిన్న నిర్వహించిన జన్మదిన వేడుకలకు హాజరు కాలేకపోయామని, అందుకే ఈ రోజు ప్రత్యేకంగా వచ్చి తమ శుభాకాంక్షలను తెలియజేస్తున్నామని వారు తెలిపారు.ఈ సందర్భంగా రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ గారిని శాలువాతో సత్కరించి, గౌరవ సూచకంగా ఒక మొక్కను అందజేశారు. అనంతరం ఆయనతో కొంతసేపు స్నేహపూర్వకంగా మాట్లాడి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఓం ప్రకాష్ గౌడ్ గారు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, చూపిన అభిమానం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. పాల్గొన్నవారు ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని కోరుకున్నారు.

# నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రంథాలయం ప్రారంభం

- **1984-89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రెండు లక్షల వ్యయంతో శ్రీ భక్త రామదాసు స్మారక గ్రంథాలయం ఏర్పాటు**





**ఖమ్మం:(నగర నిజం బ్యూరో) మార్చి 10:** నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984-89లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వారు చదువుకున్న పాఠశాల విద్యార్థుల కోసం శ్రీ భక్త రామదాసు స్మారక గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసి ప్రారంభించారు.ఈ గ్రంథాలయాన్ని నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి పూర్వ విద్యార్థుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చలపతిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గోపగాని రమేష్ రిటైర్డ్ హెచ్ఎం రాజు లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, నేలకొండపల్లి ఎస్టివో మోదుగు వేలాద్రి హాజరై మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రకృతి వైద్యుడు కేవై రామచంద్రరావు మాట్లాడుతూ నేలకొండపల్లి హైస్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 1984-89 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు పసందైన వంటకాలతో సహపంక్తి భోజనాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో డ్యాన్సులతో అలరించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ గండికోట భాస్కర్ ఎంఈఓ చలపతిరావు హెచ్ఎం రమేష్ డాక్టర్ కేవై రామచంద్ర రావు రిటైర్డ్ హెడ్మాస్టర్ రాజు తెలుగు ఉపాధ్యాయురాలు ఝాన్సీ గణితం ఉపాధ్యాయుడు ప్రభాకర్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ గుప్తా పూర్వ విద్యార్థులు ములుగు రాఘవేంద్రరావు మల్లికార్జున శ్రీనివాసరావు పాపారావు రేలా నరసింహారెడ్డి వెంకటేశ్వర్లు ప్రమీల అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి గౌతమ్ స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రుల సమావేశం




**ఖమ్మం: (నగర నిజం బ్యూరో )మార్చి 10:** నేలకొండపల్లి : గౌతమ్ స్కూల్‌లో విద్యార్థుల విద్యను మరింత ఆధునికంగా మరియు ప్రభావవంతంగా చేయడానికి డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ప్రారంభించడం జరుగుతుంది అని ఈ కొత్త విధానం ద్వారా విద్యార్థులు స్మార్ట్ బోర్డులు, డిజిటల్ కంటెంట్ మరియు విజువల్ లెర్నింగ్ ద్వారా పాఠాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుంది.


ఈ నేపథ్యంలో స్కూల్ మేనేజ్ మెంట్ తల్లిదండ్రులకు డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ప్రయోజనాలను వివరించడానికి లీడ్ ఆర్గనైజేషన్ తో కలిసి ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఎలా పనిచేస్తాయి, విద్యార్థుల అభ్యాసంలో అవి ఎలా సహాయపడతాయి అనే విషయాలను వివరించారు. అలాగే తల్లిదండ్రుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. స్కూల్ అభివృద్ధి కోసం తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఇలాంటి ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



గౌతమ్ స్కూల్ యాజమాన్యం కనపర్తి కోటేశ్వర రావు, నాగేశ్వర రావు, చక్రధర్ మరియు లీడ్ ఆర్గనైజేషన్ రీజినల్ మేనేజర్ సయ్యద్ జానిమియా , ఏరియా మేనేజర్ ఇలియాస్ లు పాల్గొన్నారు.

# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్‌గా పాలకూర్ల ఐలేష్ గౌడ్





**ఇబ్రహీంపట్నం, మార్చి 10 ( నగరనిజం ) :** తెలంగాణ స్టేట్ రాజీవ్ గాంధీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రానికి చెందిన పాలకూర్ల ఐలేష్ గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఎరగాని నాగన్న గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఐలేష్ గౌడ్ రంగారెడ్డి జిల్లా పరిధిలో భవన నిర్మాణ కార్మికులు మరియు అసంఘటిత కార్మికులను సంఘటితం చేసి, యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని అధ్యక్షులు నాగన్న గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా ఐలేష్ గౌడ్ మాట్లాడుతూ... అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అన్నారు. కాంగ్రెస్ పార్టీ, పార్టీ అనుబంధ సంఘాల పిలుపుమేరకు నడుచుకుంటానని చెప్పరు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వా నికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవికి సహకరించిన యూనియన్ గౌరవ అధ్యక్షులు సంజీవరెడ్డి, అధ్యక్షులు నాగన్నగౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ లు నీళ్ల బానుబాబు, దారు రాఘవేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్, లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జీ.వెంకన్న, కె.లాలియా, ప్రభాకర్, ఏ రాము, అంజయ్య, శ్రీనివాస్, మహేష్ గౌడ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే పురం, ఎన్టీఆర్ నగర్ డివిజన్స్‌కు బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల పదవులకు పేరు నమోదు కార్యక్రమం



**ఆర్కే పురం డివిజన్ మార్చి 10 (నగర నిజం)** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ డివిజన్లకు మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలకు అనుగుణంగా రెండు డివిజన్లో ఇన్చార్జి గంగాపురం లక్ష్మీ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ పదవులకు పేర్లు నమోదు చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, ఉమ్మడి డివిజన్ అధ్యక్షుడు పెంద్యాల నగేష్ తెలిపారు.పార్టీ పదవులు ఆశించేవాళ్లు రాబోయే జిహెచ్ఎంసి ఎలక్షన్లో పోటీ చేయరాదని నియమ నిబంధనలు ఉన్నాయని వాటిని కార్యకర్తలు పాటించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచనల మేరకు ఈ నియమ నిబంధనలు వర్తిస్తాయని ఆయన తెలిపారు. రాబోయే ఎలక్షన్ల వరకు బి ఆర్ఎస్ పార్టీ బలమైన కార్యకర్తలతోటి ఉండాలని బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కొనేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు.ఈ కమిటీలు వేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ చేసే అక్రమాలను ప్రజలకు వివరించేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. డివిజన్స్ ఇన్చార్జి గంగాపురం లక్ష్మీ నరసింహ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలనుసారంగా రెండు డివిజన్లకు పార్టీ పదవుల పేర్లు నమోదు చేసుకున్న తర్వాత ఆ లిస్టుని మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ మాజీ చైర్మన్ శ్రీధర్, శ్రీనివాస్ ముదిరాజ్, రామాచారి, శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, సాజిద్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను గౌరవించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు





**రాయికల్ మార్చి10 (నగర నిజం)** ఉపాధ్యాయులను గౌరవించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సర్పంచి తలారి నాగమణి అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడా రు. చిన్నతనం క్రమశిక్షణ అలవార్చుకోవాలని సూచించారు.బాగా ఎక్కువ మార్కులు సాధించి... మండల టాపర్లు గా నిలువాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఎపిపిసి చైర్మన్ శ్యామల,నాయకులు తలారి రాజేష్,వేముల మధు, కల్వకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, సిద్దె గంగారాజం,కొండూరి రజనీకాంత్, రాపర్తి నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# తీర్పుల తెలుగీకరణ

**హైదరాబాద్, నగరనిజం:**తెలుగు రాష్ట్రాల్లోని కోర్టుల్లో వాదనలన్నీ ఆంగ్లంలోనే జరుగుతాయి. తీర్పులూ ఆంగ్లంలోనే వస్తాయి. తమ వ్యాజ్యానికి సంబంధించి కోర్టులో ఎలాంటి తీర్పు వచ్చిందో న్యాయవాది విడమరచి చెబితే తప్ప తెలుసుకోలేని దుస్థితి సామాన్యులది. ఈ సమస్య నుంచి ఊరట కలిగిస్తూ... సుప్రీంకోర్టు, హైకోర్టుల తీర్పులన్నీ ఇకపై స్థానిక భాషలో అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రక్రియ తెలుగు రాష్ట్రాల హైకోర్టుల్లో చురుగ్గా సాగుతోంది. ఇందుకోసం తెలంగాణ హైకోర్టులో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ విభాగం కోసం ప్రభుత్వం కొత్త పోస్టులను సైతం మంజూరు చేసింది.

### అడుగులు పడింది ఇలా...

'అందరికీ అందుబాటులో న్యాయం' అనే పథకం కింద ఈ అనువాద ప్రక్రియకు బీజం పడింది. బెంగళూరుకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ 2019లో 'అనువాద్' అనే సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి సుప్రీంకోర్టు పరిశీలనకు పంపింది. దీన్ని పరిశీలించి అనువాదం నిమిత్తం కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత సాధనం 'సువాస్' (సుప్రీంకోర్ట్ విధిక్ అనువాద్ సాఫ్ట్‌వేర్)ను రూపొందించి దాన్ని అన్ని హైకోర్టులకు అందజేసింది. 2023లో అప్పటి సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ మరింత చొరవ చూపారు. దాంతో దేశవ్యాప్తంగా అనువాద ప్రక్రియను పర్యవేక్షించడానికి సుప్రీంకోర్టు స్థాయిలో ఏఐ-ఏఎల్‌టీఏసీ (ఏఐ- అసిస్టెడ్ లీగల్ ట్రాన్స్‌లేషన్ ఎడ్వయిజరీ కమిటీ-ఆల్‌టాక్) ఏర్పాటైంది. మొత్తం 15 భాషల్లో తీర్పుల అనువాదానికి సంబంధించిన మార్గదర్శకాలను ఈ కమిటీ రూపొందించింది. విశ్రాంత న్యాయమూర్తులు, విశ్రాంత ఉద్యోగులు, న్యాయవాదులకు పారితోషికాలిచ్చి పెద్ద సంఖ్యలో అనువాదకులుగా నియమించుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వీటికి అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పొందాలని సూచించింది. ప్రస్తుతం తెలంగాణలో తీర్పుల అనువాద ప్రక్రియ కోసం ఏటా రూ.2 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది. న్యాయవాదులు తాము వాదించే కేసుల్లో పైకోర్టుల తీర్పులను వినియోగించుకోవడానికి వీలుగా వాటిని ప్రైవేటు పబ్లిషర్ల నుంచి ఏటా వేల రూపాయలు వెచ్చించి కొనుక్కుంటారు. సుప్రీంకోర్టు, హైకోర్టుల నుంచి ముఖ్యమైన లీగల్ రిపోర్టింగ్(ఎల్ఆర్) ప్రతులను ఈ పబ్లిషర్లు సేకరించి, సంకలనం చేసి శీర్షికలు, ఉపశీర్షికలతో త్రైమాసిక నివేదికలను కోర్టులకే విక్రయిస్తుంటారు.

# మార్చి 12న ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- శిక్షణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల అవగాహన
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సీఎస్ నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం:(నగర నిజం బ్యూరో) మార్చి -10:** మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు వంటి ప్రజా ప్రతినిధులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంశంపై ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శనలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ల భాగస్వామ్యం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో ఉండటం గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం సంబంధించి మినెట్ టు మినెట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పిఆర్ చట్టంపై ఇది వరకే శిక్షణ అందించినందున, దానికి కొంత సమయం కేటాయించి, మున్సిపల్ యాక్ట్ ముఖ్యమైన అంశాలు క్లియర్ గా తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా ఇంటారాక్టివ్ సెషన్ పెట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్య, వైద్య శాఖలో చేపడుతున్న చర్యలు వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వాటి అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపిఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డిఓ కె. శ్రీరాం, డిపిఓ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

## కోమట్లగూడెం లో మనుశ్రీ కి రూ.10,016 పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్‌డ్ డిపాజిట్

- కీ,శేలు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో



**ఖమ్మం :(నగర నిజం బ్యూరో)మార్చి10** చింతకాని మండలం కోమట్ల గూడెం గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి జాతర సందర్భంగా నిర్వహించిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు.ఈ సందర్భంగా అమర జీవిమాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ కోమట్లగూడెం వైయస్సార్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కన్సొలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది. కనతాల రాంబాబు సరిత దంపతుల కుమార్తె మను శ్రీ కు రూ.10,016 కన్సొలేషన్ బహుమతిగా అందజేశారుఅంతేకాకుండా చిన్నారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆ మొత్తం మొత్తాన్ని ఈరోజు గ్రామంలోని పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగింది. చిన్నారి విద్యాభివృద్ధికి ఉపయోగపడేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైయస్సార్ యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మను శ్రీ తల్లిదండ్రులు వైఎస్ఆర్ యూత్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన గ్రామ పెద్దలు, యువకులు,నిర్వాహకులు మరియు గ్రామ ప్రజలందరికీ వైయస్సార్ యూత్ తరఫున పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక సేవకు, చిన్నారుల ప్రోత్సాహానికి మంచి ఉదాహరణగా నిలిచింది భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో యువత పాల్గొనాలని నేటి బాలలే రేపటి పౌరులుగా కీర్తించబడాలంటే స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలని గ్రామ పెద్దలు ప్రజలు యువతి యువకులు కోరారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం బుసిరెడ్డిపల్లిలో సీసీ రోడ్ల పనులను పరిశీలించిన మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు



**వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి10** పానుగల్లు మండలం బుసిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం నాడు మంత్రి జూపల్లి కృష్ణా రావు సహకారంతో ఎం జి ఎన్ ఆర్ ఈ జీ ఏ నిధుల నుండి: మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు సర్పంచ్ తలకంటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుసిరెడ్డిపల్లిలో అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. గ్రామ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ నిర్మాణాలకు రూ.30 లక్షలు నిధులు మంజూరయ్యాయి ఉదయం బస్ స్టాప్ నుండి ఈదుల కుంట వరకు గల రహదారి నిర్మాణ పనులను గ్రామ వార్డు మెంబర్లు పులెందర్ నాయుడు కల్మూరి వెంకటేష్, మహేశ్వరి నరసింహ,సుజాత కురుమయ్య, ప్రారంభించారు... అదే విధంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ సర్పంచ్ సిందూజ వాల్మీకి నాయుడు, జూపల్లి యువసేన గ్రామ నాయకుడు రాజా వర్ధన్ నాయుడు,గొల్ల రమేష్, బాలరాజు, దొంతరమోని కురుమయ్య, దేవా, బాస్ రామకృష్ణ, కల్మూరి మహేష్ తది తరులు పాల్గొన్నారు.

# డిగ్రీ తర్వాత భవిష్యత్‌పై అవగాహన& హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సదస్సు



**హయత్‌నగర్, మార్చి 10 (నగర నిజం):** డిగ్రీ పూర్తయ్యాక ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కెరీర్ గైడెన్స్ సదస్సు నిర్వహించారు. కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్, తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టి ఎస్ కే సి) మరియు శ్రీధర్ ఇన్‌స్టిట్యూషన్ సంయుక్తంగా డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థుల కోసం "కెరీర్ ఆఫ్టర్ డిగ్రీ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ ఎంప్లాయిమెంట్ ఆపర్చునిటీస్" అంశంపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కెరీర్ గైడెన్స్ ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. పీజీ కోర్సులు, ఉన్నత విద్య ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని పేర్కొంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. శ్రీధర్ ఇన్‌స్టిట్యూషన్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేక సెషన్ నిర్వహించి, ఉన్నత విద్య, పోటీ పరీక్షలు మరియు ఉద్యోగ అవకాశాలపై సమగ్రంగా వివరించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని చురుకుగా ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. డాక్టర్ ఏ. దుర్గాప్రసాద్ వివిధ కెరీర్ ఎంపికలు, ఉన్నత విద్యా కోర్సులు, ప్రవేశ పరీక్షలు మరియు వివిధ విశ్వవిద్యాలయాల పేపర్ ప్యాటర్న్ గురించి వివరించారు. తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. మక్లా మాట్లాడుతూ రైల్వే గ్రూప్‌డి నుండి సివిల్ సర్వీసెస్ వరకు ప్రతి పోటీ పరీక్షలో ఇంగ్లిష్ సబ్జెక్ట్ మార్కుల ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థులు ముందుగానే ఉన్నత విద్య కోసం ప్రణాళికలు రూపొందించుకుని చార్టర్డ్ అకౌంటెంట్, ఎంబీఏ, కామర్స్, సివిల్స్ వంటి కోర్సుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ఐసెట్, బ్యాంకింగ్ పరీక్షలకు ఉపయోగపడే "కెరీర్ క్లాస్" యాప్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు, ఉప ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ ఇన్‌స్టిట్యూషన్ ఎండీ సంతోష్ రెడ్డి, నవీన్ పోలుగం, కెరీర్ గైడెన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. దుర్గాప్రసాద్, టీఎస్‌కెసీ కోఆర్డినేటర్ డాక్టర్ డి. మక్లా, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ వి. నాగరాజు, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE